అన్నదాతకు అండగా అజొల్లా

- పంటలకు ఎరువుగా....
పాడి గేదెలకు దాణాగా
- రిలయన్స్ ఆధ్వర్యంలో
18 మండలాల్లో సాగు


కోళ్లకు మేతగా అజొల్లా


అజొల్లా సాగుపై రైతుకు అవగాహన కల్పిస్తున్న పీఎం నాగేశ్వరరావు

పెద్దాపురం: వ్యవసాయ పనులకు కూలీల రేట్లు పెరగడం, వారు దొరకకపోవడం, సాగు పనుల్లో యంత్రాల వాడకం వల్ల ఎండుగడ్డికి, కలుపు మందుల వల్ల పచ్చగడ్డికి కొరత ఏర్పడింది. ఇలాంటి సందర్భంలో 'అజొల్లా' ఒక వరంలా మారింది. పెరిగిన దాణా ఖర్చుల వల్ల పశుపోషణ కష్టంగా మారిన సమయంలో అజొల్లా ఆదుకుంటోంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో పశుసంవర్ధక శాఖ, రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 18 మండలాల్లో సుమారు 3,500 మంది రైతులు ఈ అజొల్లా తయారు చేసి, పశువులకు మేతగా, ఎరువుగా వినియోగిస్తున్నారు.

విస్తృతంగా ప్రచారం

వ్యవసాయంలో, పశువులు, జీవాలు, కోళ్ల పెంపకంలో అజొల్లా రైతులకు ఎంతగానో ఉపకరిస్తోంది. నాచు జాతికి చెందిన అజొల్లాను ఇంటి ఆవరణలోనే సులభంగా పెంచుకునే అవకాశం ఉంది. పశుసంవర్ధక శాఖ, ప్రకృతి వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్), రిలయన్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పెద్దాపురం మండలం జి.రాగంపేట, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, గొల్లప్రోలు, గోకవరం, కరప, పెదపూడి, సామర్లకోట, కాజులూరు, తాళ్లరేవు, తుని, రౌతులపూడి, అమలాపురం రూరల్, అయినవిల్లి, ముమ్మిడివరం, కోరుకొండ తదితర మండలాల్లో అజొల్లా గురించిన ప్రచారం విస్తృతంగా చేపట్టారు. పెంపకం చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నారు.

పెంచుకునే విధానం...

అజొల్లా పెంపకానికి కావలసిందల్లా కొన్ని సిమెంటు లేదా మామూలు ఇటుకలు, ఓ టార్పాలిన్ పట్టా, తాగునీరు, పది కేజీల పశువుల పేడ, 200 కేజీల సారవంతమైన మట్టి, ఒక కేజీ అజొల్లా. ఈ మొత్తం కోసం రైతులు ఖర్చు చేయాల్సింది కేవలం రూ.1,000. సిమెంట్ ఒరలు కానీ ఇటుకలతో రూపొందించిన తొట్టెలతో కానీ అజొల్లా పిట్‌ను తయారు చేసుకోవచ్చు. గ్రామంలో ఎవరైనా దీనిని పెంచుతుంటే వారి వద్ద నుంచి కొద్దిగా అజొల్లా కల్చర్‌ను తెచ్చుకుని తయారు చేసుకున్న పిట్‌లో వేస్తే చాలు జీవిత కాలం అజొల్లా పెరుగుతూనే ఉంటుంది. అవసరాన్ని బట్టి ఇంటి ఆవరణలో ఎన్ని అజొల్లా పిట్లనైనా తయారు చేసుకోవచ్చు.

పాడి-పంట


అజొల్లా పిట్లు

ప్రయోజనాలు...

- ఆవులకు, గేదెలకు, మేకలకు, కోళ్లతో పాటు చేపలకు ఆహారంగా ఉపయోగపడుతుంది.
- రోజూ పాడి గేదెలకు ఉదయం, సాయంత్రం వేళల్లో ఒక కేజీ వంతున దాణాగా పెట్టడం వల్ల ఖర్చు తగ్గడమే కాకుండా పాల దిగుబడి, వెన్న శాతం పెరుగుతుంది. దీనిలో ప్రొటీన్స్, మాంసకృత్తులు అధికంగా ఉండడం వల్ల పశువు బలిష్టంగా ఉంటుంది. పశువులు సమయానికి ఎదకి వస్తాయి. దీనివల్ల పశు సంపద పెరుగుతుంది.
- వరి పైరుకు జీవన ఎరువుగా ఉపయోగపడుతుంది. అజొల్లాను వరి పొలంలో జల్లుకోవడం వల్ల ఎకరాకు 8 నుంచి 12 కిలోల నత్రజని పైరుకు అందుతుంది.
- అజొల్లాను పొలంలో వేయడం వల్ల మొక్క వేర్లకు ఆక్సిజన్ తగినంత అందుతుంది. ఫలితంగా యూరియా ఉపయోగించాల్సిన అవసరం ఉండదు.
- పొలం నిండా అజొల్లా ఉండటం వల్ల నీరు త్వరగా ఆవిరి కాదు. ఫలితంగా నీటితడులు అందించాల్సిన అవసరం చాలా తగ్గుతుంది.
- వరి పంటలో కలుపు రాకుండా అడ్డుకోవడంలో అజొల్లా ఎంతగానో ఉపయోగపడుతుంది.

పంటకే కాదు... పశువులకూ మేలే



అజొల్లా వేసిన 15 రోజుల నుంచి రోజూ ఒక కేజీ వంతున పాడి పశువులకు దాణాగా వినియోగిస్తున్నాను. పాల దిగుబడే కాకుండా వెన్న శాతం కూడా పెరిగింది. వరి పంటలో కూడా అజొల్లా వేశాను. దీని వల్ల కలుపు నివారణకు దోహదపడింది. యూరియాకు బదులుగా అజొల్లాను ఉపయోగించా. ఎకరాకు రూ. 5 వేల నుంచి రూ.6 వేలు ఖర్చు తగ్గింది.

– కన్నారావు, అజొల్ల సాగు రైతు, జి.రాగంపేట, పెద్దాపురం మండలం

అవగాహన కల్పించాం



అజొల్లా ప్రతీ రైతు ఇంట్లో పెంచుకోవాలి. దీనివల్ల రైతులు పెద్దగా కష్టపడాల్సిన అవసరం అవసరం ఉండదు. కానీ కాస్త శ్రద్ధ తీసుకోవాలి. అజొల్లా పెంపకం పట్ల 18 మండలాల్లోని రైతులకు అవగాహన కల్పించాం. సాగుకు రైతులకు సలహాలు అందిస్తున్నాం. కేవలం రూ.1,000 పెట్టుబడితో నిరంతరాయంగా అజొల్లా తయారవుతుంది. రైతులు కూడా అజొల్లా పట్ల ఆకర్షితులవుతున్నారు.

– బర్రే నాగేశ్వరరావు, ప్రాజెక్టు మేనేజర్, రిలయన్స్ ఫౌండేషన్, గోరింట, పెద్దాపురం మండలం

'మద్యం'తరంగా పట్టివేత

- యానాం నుంచి అనకాపల్లి అక్రమంగా తరలించే యత్నం
- గుట్టురట్టు చేసిన కోరంగి పోలీసులు
- 109 బాటిళ్లు, కారు, మూడు మొబైల్స్ సీజ్


కోరంగి పోలీసులు పట్టుకున్న అక్రమ మద్యం

తాళ్లరేవు: కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం నుంచి అనకాపల్లికి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని కోరంగి పోలీసులు శుక్రవారం దాడి చేసి పట్టుకున్నారు. కోరంగి ఎస్సై శనగెట్టి రవికుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాకినాడ రూరల్ సీఐ పి.శ్రీనివాసరావుకు అందిన సమాచారం మేరకు జాతీయ రహదారి 216లోని సుబ్బారాయుని దిమ్మ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కారులో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నామన్నారు. అనకాపల్లి జిల్లా మునగపాక గ్రామానికి చెందిన దాడి వినోద్, పెంటకోట హరీష్, మల్ల తేజ, వేగి సాయి యానాం నుంచి మద్యాన్ని అక్రమంగా కారులో తరలిస్తుండగా పట్టుకుని రూ.50 వేల విలువ చేసే 109 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. మద్యాన్ని తరలిస్తున్న రూ.6 లక్షల విలువ చేసే కారు, మూడు మొబైల్స్‌ను సీజ్ చేశామన్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్సై రవికుమార్‌తోపాటు సిబ్బంది చిట్టిబాబు, సురేష్, సూర్యచంద్ర పాల్గొన్నారు.

క్లుప్తంగా

12న గోదావరి జోనల్ బాడీ బిల్డింగ్, ఫిజిక్స్ స్పోర్ట్స్ పోటీలు


మాట్లాడుతున్న బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు నాయుడు, కోచ్ వెంకటేశ్వరరావు

అమలాపురం టౌన్: శ్రీస్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా 2024 జనవరి 12వ తేదీన అమలాపురం దుడ్డివారి అగ్రహారంలోని ఆఫీసర్స్ రిక్రియేషన్స్ క్లబ్‌లో 2వ గోదావరి జోనల్ బాడీ బిల్డింగ్, ఫిజిక్స్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్–2024 పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటెద్దు వెంకన్నాయుడు వెల్లడించారు. స్థానిక హెల్త్ ఫిట్నెస్ జిమ్‌లో శుక్రవారం జరిగిన అసోసియేషన్ జిల్లా సమావేశంలో ఈ పోటీలకు సంబంధించిన వివరాలను జిమ్ కోచ్ డాక్టర్ కంకిపాటి వెంకటేశ్వరరావుతో కలిసి వెల్లడించారు. ఈ పోటీలకు ఆరు జిల్లాల నుంచి సుమారు 250 మంది బాడీ బిల్డర్లు హాజరవుతారని చెప్పారు. ఈ పోటీలను నాలుగు విభాగాలుగా అంటే బాడీ బిల్డింగ్, మాస్టర్స్, దివ్యాంగ, ఫిజిక్స్ స్పోర్ట్స్‌గా నిర్వహిస్తామన్నారు. ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్ నిర్వాహక కార్యదర్శి, విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ రంకిరెడ్డి కాశీ చాంపియన్ షిప్ నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

చెట్టు పై నుంచి జారి పడి వ్యక్తి మృతి


మృతుడు పక్కృతి శివ(ఫైల్)

కిర్లంపూడి: చెట్టుపై నుంచి జారి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటనపై కిర్లంపూడి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం కేసు నమోదైనట్టు ఎస్సై పి.ఉమామహేశ్వరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల్లోకి వెళితే... గెద్దనాపల్లి గ్రామానికి చెందిన పక్కృతి శివ(43) మేకలకు పచ్చిరొట్ట కోయడానికి చెట్టు ఎక్కాడు. చెట్టు కొమ్మ విరిగిపోవడంతో జారి పడి చెట్టు కింద ఉన్న తూరల నీళ్లకుండీపై పడిపోయాడు. దీంతో బలం దెబ్బ తగిలి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ప్రాణాలు పోయినట్టు వైద్యులు నిర్ధారించారు. మృతుడుకి భార్య, కొడుకు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు పక్కృతి దుర్గ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు.

రూ.111 కోట్లతో ఆర్వోబీల నిర్మాణం

- విజయవాడ రైల్వే జోన్ ఎస్.ఈ అప్పలరాజు
- రెవెన్యూ, ఆర్అండ్‌బీ అధికారుల బృందం పరిశీలన


రావికంపాడు రైల్వేస్టేషన్ సమీపంలో ఆర్వోబీ నిర్మాణానికి ప్రతిపాదిత మ్యాప్‌ను పరిశీలిస్తున్న రైల్వే ఎస్ఈ అప్పలరాజు, అధికారులు

తొండంగి: విజయవాడ నుంచి విశాఖపట్నం వెళ్లే రైల్వే లైన్‌లో రావికంపాడు, గోపాలపట్నంల వద్ద రూ.111 కోట్లతో ఆర్వోబీ వంతెనలు నిర్మించనున్నట్టు విజయవాడ రైల్వే ఎస్.ఈ అప్పలరాజు శుక్రవారం తెలిపారు. కాకినాడ సెజ్ ప్రాంతంతోపాటు తీరప్రాంతంలో హేచరీలు, ఇతర చిన్నతరహా పరిశ్రమలు పెరుగుతున్న నేపథ్యంలో వాహనాల రాకపోకల సంఖ్య గణనీయంగా పెరిగింది. అదేవిధంగా రైళ్ల రాకపోకలు కూడా సరాసరిన అప్అండ్‌డౌన్ ట్రాక్‌లపై 140 ట్రైన్ల వరకూ రాకపోకలు సాగిస్తున్నాయి. ఈనేపథ్యంలో మండలంలో రావికంపాడు, గోపాలపట్నం రైల్వేగేట్ల వద్ద గేటు వేసినప్పుడు వాహనాల భారీ సంఖ్యలో నిలిచిపోతున్నాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ వంగా గీత రైల్వేశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా ఆర్వోబీల నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేశారు. విజయవాడ నుంచి ఎస్.ఈ అప్పలరాజు, తహసీల్దార్ జి.సుబ్రహ్మణ్యం, ఆర్అండ్‌బీ పెద్దాపురం ఈఈ వెంకటేశ్వరరావు, అధికారుల బృందం శుక్రవారం గోపాలపట్నం, రావికంపాడులలో రైల్వేస్టేషన్లకు సమీపంలో వంతెన నిర్మాణాల అలైన్‌మెంట్, అప్రోచ్ రోడ్లు, వంతెన నిర్మాణం తదితర అంశాలను పరిశీలించి, చర్చించారు. గోపాలపట్నం వద్ద ఆర్వోబీ నిర్మాణానికి రూ.43 కోట్లు, రావికంపాడు ఆర్వోబీకి రూ.68 కోట్లు మంజూరైనట్టు అప్పలరాజు తెలిపారు. త్వరగా వంతెనల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆయన వెంట ఆర్అండ్‌బీ డీఈఈ ప్రకాష్‌రావు, ఏఈఈ వెంకటరమణ, ఆర్ఐ వెంకటేశ్వరరావు, వీఆర్వోలు ఉన్నారు.

సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

- కమిషనర్ నాగ నరసింహారావు ఆదేశం
- ప్రత్యేక అధికారులతో సమావేశం


ఆర్ఎంసీ గ్రౌండ్‌ను పరిశీలించి సూచనలు ఇస్తున్న కమిషనర్ నాగనరసింహారావు

కాకినాడ: కాకినాడలో వచ్చే నెల 3న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన సీఎం సభ జరగనున్న ఆర్ఎంసీ గ్రౌండ్ ఆవరణను వివిధ విభాగాల అధికారులతో కలసి పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అక్కడ చేపట్టాల్సిన పనులపై అధికారులకు సూచనలు ఇచ్చారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సభావేదిక వద్ద పారిశుధ్యం, ఇతర ఏర్పాట్లపై చర్చించారు. పింఛన్ సొమ్మును రూ.2,750 నుంచి రూ.3 వేల పెంపుదల చేసే కార్యక్రమాన్ని సీఎం కాకినాడ నుంచి ప్రారంభిస్తారన్నారు. ఆర్ఎంసీ గ్రౌండ్స్‌లో జరిగే సభలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో పాటు, పింఛనుదారులు కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముత్తా గోపాలకృష్ణ వారధి, రాగిరెడ్డి కళాక్షేత్రం, స్కేటింగ్ రింక్‌లను కూడా సీఎం ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఈ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, డీసీపీ హరిదాస్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఉద్యాన సహాయ సంచాలకులు టీవీ శిరిల్, ఈఈలు వెంకటరావు, మాధవి, ఏఓ శిరీష్, టీపీఆర్ఓ మానే కృష్ణమోహన్, సిటీ మిషన్ మేనేజర్ దేగల వెంకటరాజు, శానిటరీ సూపర్‌వైజర్లు జిలాని, రాంబాబు, స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు


వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

ఏలేశ్వరం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో శుక్రవారం క్రీడాపోటీలు ఉత్సాహభరితంగా జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో యువత ఎక్కువగా క్రీడాపోటీలు పాల్గొనడంతో పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. మండల స్థాయిలో తహసీల్దార్ చిన్నారావు, పట్టణ పరిధిలో మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు నేతృత్వంలో పోటీలు జరుగుతున్నాయి. లింగంపర్తిలో క్రీడాకారులు యువతీ యువకులు ఖోఖో, వాలీబాల్ ఆటల పోటీల్లో పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలు


క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న న్యాయమూర్తి కాటం భాను

ప్రత్తిపాడు: స్థానిక జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ప్రాంగణంలో శుక్రవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు కోర్టు న్యాయమూర్తి కాటం భాను ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన కేక్ కట్ చేసి, వేడుకను ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ దేశంలో శాంతిని, ఆధ్యాత్మికను పెంపొందించాలని, కులాలు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలసిమెలసి ఉండాలని కోరారు. కార్యక్రమంలో బార్ ప్రతినిధులు చిట్టంశెట్టి పుల్లయ్య, బొంగుకూరి మధుబాబు, రామకృష్ణ, గంగాధర్, శివకుమార్, పిల్లి బలరాముడు, రాజాల చిట్టిబాబు, అత్యుత్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్


హంసవరం మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను పరిశీలిస్తున్న సర్పంచ్ మేరీ అవినాష్

తుని: తక్కువ ఖర్చుతో ఎక్కువ వంటకాలను తయారు చేసిన విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ రాయి మేరీ అవినాష్ అన్నారు. శుక్రవారం తుని మండలం హంసవరం ఏపీ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్‌ను సర్పంచ్ మేరీ అవినాష్ ప్రారంభించారు. స్వల్ప ఖర్చుతో వంటకాలు తయారు చేసిన విద్యార్థులను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు. విద్యార్థి దశలో వంటలపై అవగాహన కలిగి ఉండడం అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ పద్మజ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సారా బట్టీలపై విస్తృత దాడులు

ప్రత్తిపాడు: స్థానిక స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్–ఎస్ఈబీ) పరిధిలోని ప్రత్తిపాడు, కిర్లంపూడి, ఏలేశ్వరం మండలాల్లోని వివిధ గ్రామాల్లో శుక్రవారం స్థానిక సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 35 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్టు సెబ్ సీఐ పి.అశోక్ తెలిపారు.

పరిశుభ్రతపై దృష్టి సారించాలి

కిర్లంపూడి: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈఓపీఆర్డీ ఇ.మార్కెండేశ్వరరావు అన్నారు. సింహాద్రిపురంలో శుక్రవారం సోలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్(ఎస్‌డబ్ల్యూపీసీ) కేంద్రాలను ఆయన పరిశీలించారు. సెంటర్ పనితీరు, నిర్వాహణలోని లోపాలను సెక్రటరీ ఎండీ కరీమ్ షావలీని అడిగి తెలుసుకున్నారు.

వనదుర్గమ్మకు చండీ హోమం

అన్నవరం: రత్నగిరి వనదేవతగా పూజలందుకుంటున్న వనదుర్గ అమ్మవారికి శుక్రవారం చండీ హోమం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా సత్యదేవుని ప్రధానాలయంలోని అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారికి, రత్నగిరి మెట్ల దారిలో తొలిపావంచా వద్ద కొలువైన కనకదుర్గ అమ్మవారికి ఘనంగా లక్ష కుంకుమార్చన నిర్వహించారు. వనదుర్గ అమ్మవారి ఆలయం దిగువన ఉన్న మండపంలో ఉదయం అమ్మవారికి పండితులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చండీ హోమం ప్రారంభించారు. హోమగుండంలో హోమద్రవ్యాలను సమర్పించి, పూర్ణాహుతి నిర్వహించారు. మొత్తం 30 మంది భక్తులు రూ.750 చొప్పున టిక్కెట్లు కొనుగోలు చేసి హోమంలో పాల్గొన్నారు. సత్యదేవుని ఆలయ ప్రధానార్చకుడు ఇంద్రగంటి నర్సింహమూర్తి ఆధ్వర్యంలో అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవారికి, కనకదుర్గ అమ్మవారి ఆలయ అర్చకుడు కంచిబట్ల సాయిరామ్ ఆధ్వర్యంలో కనకదుర్గ అమ్మవారికి లక్ష కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఈకేవైసీ నమోదు చేసుకోవాలి

గోకవరం: గ్రామంలో ఈ–పంట నమోదు చేసుకున్న రైతులందరూ ఈకేవైసీని నమోదు చేసుకుని పంట వివరాలు సరిచూసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి రాజరాజేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈకేవైసీ వేయని రైతులు కేంద్ర రాష్ట్ర పథకాలు అందవన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ Single Sitting : 10th, 12th, BA, B.Com, B.Sc, MA, MCom, MSc, MBA, BBA, BCA BTECH, DIPLOMA, AGRICULTURE, PHARMACY, NURSING (for drop outs/ Backlogs) from UGC recognised Universities CALL :73383 76874 [R-221]

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, B.Li.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్ : 99494 82757, 98495 82043 [V-2327]

Real Estate

FLAT FOR SALE

■ RUDA & RERA Approved Gated Community Appartments 100% Bank Loan సదుపాయంతో మరియు 3 సం॥ Rental Agrementతో గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ఫోన్ : 98595 11333, 98519 53333 [V-2317]

■ 2 B/R Luxury Indp. Floor Behind KLM Shopping Mall, Tilak Road Rajamundary. Contact : 93937 43734 [V-11475]

SITE FOR SALE

■ 200/320 Square Yards Villa Residential & Commercial Site for Sale at main road Behind Victory Bazar & Near Apartment Tallapudi Cont: 8309025067 [P-772949]

PLOT FOR SALE

■ కేవలం 7 లక్షలకే 25 సెంట్ల భూమి & 100 ఎర్ర చందనం మొక్కలతో స్పాట్ రిజి. 10 సం॥ తరువాత అధిక ఫలసాయం. మీ పిల్లల భవిష్యత్తుకు లాభదాయకమైన పెట్టుబడి. భవిష్యత్ ఆర్థిక అవసరాలకు భరోసా ఎర్రచందనం సాగు ఒక్కటే మార్గం. వాయిదా పద్ధతి కలదు ✆ 96031 84207, 96661 66407 [B-2383]

■ పెద్దాపురం ADB రోడ్ ఫెన్సింగ్‌తో KAUDA & RERA అప్రూవ్డ్ ప్లాట్లు, 36 నెలలు సులభ వాయిదా పద్ధతిలో అమ్మకం. సంప్ర : 78425 65555 P [V- 1902]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6510]

BUSINESS OFFER

■ ఫీల్డ్ వర్క్ లేకుండా రియల్ఎస్టేట్‌లో వర్క్ చేస్తూ మంచి ఆదాయం సంపాదించుకునే అద్భుతమైన అవకాశం. అందరూ అర్హులే. అనుభవం లేని వారికి కూడా ట్రైనింగ్ ఇవ్వబడును. 9603728554 [G-8121]

■ MODULER కిచెన్, BEDROOM కబోర్డ్స్, MDF, TAKE కబోర్డ్స్, PLY WOOD కబోర్డ్స్, Tuffen Glass పార్టీషన్స్, Aluminim పార్టీషన్స్, MOSQUITO డోర్స్, అతితక్కువ ధరకే అందముగా చేయబడును. సంప్ర: 99890 74433. [C-777288]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2485]

Wanted

■ కాకినాడ డోర్స్ కంపెనీ నందు పని చేయుటకు ఆఫీస్ బాయ్ కావలెను. టూవీలర్ తప్పనిసరి. ✆ 93464 19999 [B-508]

■ కన్సల్టెన్సీ కాదు.VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ : 15000 -40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. 7993583999 [HA-1036]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను,పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను.ఫ్రీవసతి+భోజనం జీ.18K.ఫోన్: 9640258899/9640468899. [HA-1041]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్స్: 0883-2483010

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లైయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.









పేదల వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

- జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు
- గోకవరంలో 30 పడకల నూతన ప్రభుత్వాస్పత్రి భవనం ప్రారంభం

గోకవరం: ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేసిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. గోకవరంలో రూ.5.65 కోట్లతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 30 పడకల భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీకి ముఖద్వారంగా ఉన్నందున నూతన భవనానికి ప్రాధాన్యం ఇచ్చామన్నారు. నూతన భవనం కావాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని అడిగిన వెంటనే అనుమతులు మంజూరు చేశారన్నారు. త్వరలో 50 పడకల ఆస్పత్రి కావడానికి కృషి చేస్తానన్నారు. దీనిలో భాగంగా పనులు నాణ్యతాపరంగా, త్వరితగతిన పూర్తి చేసిన కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర శ్రీవల్లి, జెడ్పీటీసీ దాసరి శ్రీరంగ, సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, సొసైటీ మాజీ చైర్మన్ దాసరి తమ్మన్నదొర, సర్పంచ్ కొమరం శ్రావణి, మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్,


గోకవరంలో 30 పడకల ప్రభుత్వాస్పత్రి భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కర్రి సూరారెడ్డి, పెనుగొండ సత్యానందం, తుర్రం సత్యవతి, వైస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, టౌన్ కన్వీనర్ చింతల అనిల్‌కుమార్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వనజ, ఇతర వైద్య సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

గోకవరం: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పని చేస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని తంటికొండ గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్‌లను, ఇటికాయలపల్లిలో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఘనత జగన్‌కు దక్కుతుందన్నారు.

ఎమ్మెల్యేకు వలంటీర్ల వినతి

తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ గోకవరం మండల వలంటీర్లు శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకు శుక్రవారం వినతి పత్రం అందించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానన్నారు. ఆయా కార్యక్రమాల్లో సచివాలయ మండల కన్వీనర్ దాసరి రమేష్, సీనియర్ నాయకుడు సుంకర వీరబాబు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఎస్సీసెల్ జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, దేవస్థానం చైర్మన్ బద్దిరెడ్డి రాంబాబు(రెడ్డి), సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, సర్పంచ్ బద్దిరెడ్డి సత్యనారాయణమ్మ, వైఎస్ ఎంపీపీ మడికి మైనర్‌బాబు, నాయకులు బద్దిరెడ్డి అప్పన్నదొర, వ్యవసాయ కమిటీ చైర్మన్ బద్దిరెడ్డి నాగవెంకటేశ్వరరావు, నారా అమ్మనరాజా, బద్దిరెడ్డి సుబ్బారాయుడు, వెంకన్న, రామకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



టికెట్ ఎవరికి ఇచ్చినా గెలిపిస్తాం

- జగనన్నను ముఖ్యమంత్రిని చేస్తాం
- జగ్గంపేటలో నేతల ప్రతిజ్ఞ

జగ్గంపేట: నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ టికెట్ పార్టీ అధిష్టానం ఎవరికి ఇచ్చినా వారిని భుజాలకెత్తుకుని రాబోయే అసంబ్లీ ఎన్నికల్లో గెలిపించడంతోపాటు ముఖ్యమంత్రిగా జగనన్నను అధికారం అందస్తామని నియోజకవర్గ పార్టీ అభిమానులు, నాయకులు కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. జగ్గంపేట సాయి బాలాజీ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం వైఎస్సార్ సీపీ సేవాదళ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఒమ్మి రఘురాం అధ్యక్షతన పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేశారు. ముందుగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో


సమావేశంలో ఐక్యతను చాటుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ప్రధాన వక్తగా రఘురాం మాట్లాడుతూ జగ్గంపేటలో పార్టీ సంక్షోభంలో ఉందని కొంతమంది పార్టీని వీడి వెళుతున్నారని తప్పుడు ప్రచారం జరుగుతుందని అది వాస్తవం కాదన్నారు. జగ్గంపేటలో ఏ సంక్షోభం లేదని కేడర్ అంతా పటిష్టంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జగ్గంపేటలో 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించి హ్యాట్రిక్ సాధిస్తామని, జగనన్నకు బహుమతిగా ఇస్తామని ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్రంలో జగనన్న ప్రతి కుటుంబానికి మేలు చేశారని భవిష్యత్‌లో కూడా ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని అన్నారు. పార్టీ నేతలు మాట్లాడుతూ జగన్ ఏర్పాటు చేసిన పథకాల వల్ల వివిధ వర్గాల వారికి చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ గుల్లా ఏడుకొండలు, జెడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి, గండేపల్లి ఎంపీపీ చలగళ్ల దొరబాబు, క్రిష్టియన్ మైనార్టీ కార్పొరేషన్ డైరక్టర్ జాన్‌వెస్లీ, పార్టీ సీనియర్ నాయకులు అత్తులూరి సాయిబాబు, జగ్గంపేట సొసైటీ చైర్మన్ బుర్రి చక్రబాబు, జిల్లా వక్ఫ్‌బోర్డ్ మాజీ చైర్మన్ గఫూర్, డీసీఎంఎస్ మాజీ డైరక్టర్ రామకుర్తి మూర్తి, పార్టీ నేతలు సుంకర వీరబాబు, తోట అయ్యన్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.





వాహనాల తనిఖీ

రౌతులపూడి: వాహనాల తనిఖీల్లో భాగంగా శుక్రవారం కత్తిపూడి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్(ఎం.వీ.ఐ) బి.శ్రీనివాస్ మండలంలో పర్యటించారు. ఈ మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న రెండు ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. రూ.1,15,000 జరిమానా విధించారు. ఫిట్‌నెస్ సర్టిఫికెట్, లైసెన్స్ లేని వాహనాలపై మరో 30,000 జరిమానా విధించామని ఆయన తెలిపారు.

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యకరం


ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులను పరిశీలిస్తున్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి

ఏలేశ్వరం: ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలు అందుబాటులో ఉంటాయని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను సిబ్బంది ఎంపీపీ వద్ద ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయంతో తుక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చని రైతులకు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

గోకవరం: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరుకొండ ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. కొత్తపల్లి గ్రామంలో ఆదర్శ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కలిగించారు. యువత డ్రగ్స్‌కు ఏ విధంగా బానిసలు అవుతున్నారు, వివిధ మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

200 మందికి క్యాన్సర్ పరీక్షలు

తుని: స్థానిక రోటరీక్లబ్ భవనంలో శుక్రవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యురాలు సుభద్ర సేవలందించారు. సుమారు 200 మందికి క్యాన్సర్ పరీక్ష నిర్వహించామని రోటరీక్లబ్ తుని శాఖ కార్యదర్శి కిశోర్‌రెడ్డి తెలిపారు. వైద్యులు సౌజన్య, రమ్య, రోటరీక్లబ్ తుని శాఖ అధ్యక్షుడు వర్మ, కోశాధికారి గణేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కుసుమంచి సుబ్బరాయులు, మంగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ వ్యవస్థతోనే గ్రామాల అభివృద్ధి


నెల్లిపూడిలో సచివాలయాన్ని పరిశీలిస్తున్న నాగార్జునరెడ్డి

శంఖవరం: పంచాయతీ వ్యవస్థ ద్వారా గ్రామాలు అభివృద్ధి సాధ్యమని పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ అడ్వైజర్ పోతిరెడ్డి నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని నెల్లిపూడి, కొంతంగి, కత్తిపూడి పంచాయతీలను ఆయన పరిశీలించారు. నూతనంగా నిర్మించిన సచివాలయాలు, ఆర్బీకేలు, వాటర్ ట్యాంక్‌లు ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జి.శివరామకృష్ణ, గ్రామా పీడీ అడపా వెంకటలక్ష్మీ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ తేజ, పంచాయతీ రాజ్ జేఈ మురళి, సర్పంచులు నరాల శ్రీలత, దూడల రామస్వామి, కొల్లు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



